www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 09 | జనవరి | 2026 పేజీలు : 8

## ఖమ్మంలో సిపిఐ మోటార్ సైకిల్ ర్యాలీ

-ఇంటింటికి సిపిఐ సభ సందేశం : దండి



2 లో

# త్యాగాల చరితకు వందేళ్లు




**-ఖమ్మంలో ముగింపు ఉత్సవాలు**
**-ట్రంప్‌కు భయపడుతున్న మోడీ**
**-చర్చల ద్వారా జల వివాద పరిష్కారం**
**-పోలవరం నిర్వాసితుల కోసం పోరాటం**
**-సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిపిఐ త్యాగాల చరితకు వందేళ్లు నిండాయని, ఆవిర్భాల నుంచి నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు కె. రామకృష్ణ తెలిపారు. భూమి భుక్తి ప్రజల కోసం పోరాడిందని తెలంగాణ సాయుధ పోరాటంలో 4,500 మంది కార్యకర్తలు రక్త తర్పణం చేశారని ఆయన తెలిపారు. పోరాటాల పురిటిగడ్డ ఖమ్మంలో సిపిఐ శత వసంతాల ముగింపు వేడుకలు నాలుగు రోజుల పాటు జరగనున్నాయని జనవరి 18న గొప్ప బహిరంగ సభ జరుగుతుందని 19న సిపిఐ జాతీయ కార్యవర్గం, 20న జాతీయ స్థాయి సెమినార్ జరుగుతుందని రామకృష్ణ తెలిపారు. గురువారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో ప్రస్తుత పరిస్థితులు వామపక్షం ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై జనవరి 20న జరిగే సెమినార్‌లో ప్రధాన వామపక్షాల కార్యదర్శులు ఎంఏ బేబీ, దీపాంకర్ భట్టాచార్య, మనోజ్ భట్టాచార్య సహా ప్రధాన వామపక్షాల నేతలు పాల్గొంటారన్నారు. ట్రంప్ బెదిరింపులకు మోడీ భయపడుతున్నాడని ఆయన ఏమి చెప్పినా సరే ఆనడం తప్ప సమాధానం చెప్పలేని స్థితిలో మోడీ ఉండడంతో భారతదేశ విలువలు ప్రపంచ వ్యాప్తంగా పడిపోతున్నాయని రామకృష్ణ తెలిపారు. అలీన దేశంగా కీర్తిగడించిన భారత్ మోడీ నాయకత్వంలో ట్రంప్‌కు తలవంచే పరిస్థితి వచ్చిందని ఆయన ఆరోపించారు. వెనిజులా అధ్యక్షుడు మధురో ఆయన భార్యను బంధిస్తే కనీసం నోరు విప్పలేని స్థితిలో దేశ ప్రధాని ఉన్నారని భవిష్యత్తులో ట్రంప్‌తో భారతదేశం సైతం ఇబ్బందులు పడక తప్పని పరిస్థితి వస్తుందని రామకృష్ణ హెచ్చరించారు. చర్చల ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవచ్చునని రెండు ప్రభుత్వాలు కూర్చుని చర్చించుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. వివాదాలకు పోవడం వల్ల రెండు రాష్ట్రాలు నష్టపోతాయని ఇప్పటికే

మిగతా 2లో..

## ఎన్నికలు ఏవైనా సిపిఐదే హవా



**- పొత్తులులేకున్నా ఒంటరి పోరుకైనా సిద్ధమే**
**- పాతికేళ్ల నిరీక్షణ పాల్వంచ ఎన్నికల కృషి ఫలిచింది**
**- కార్పోరేషన్ ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే పునరావృతం**
**- సిపిఐ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి**
**- ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఎన్నికలు ఏవైనా సిపిఐదే హవా అని, ఎవరు ఎన్ని జిమ్ముక్కులు చేసినా, ఎత్తుగడలు వేసినా. నోర్లు పారేసుకున్నా ఎర్రజెండా రెపరెపలను నిలువరించడం ఎవరి తరం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్‌లో కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల సమర భేరి సభ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కూనంనేని మాట్లాడారు. కొద్దిరోజుల్లో కార్పోరేషన్ ఎన్నికలు జరగనున్నాయని, త్వరలో నోటిఫికేషన్ విడుదల కానుందని చెప్పారు. కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలని చెప్పారు. 60 డివిజన్లలో పోటీ చేసేందుకు సిపిఐ అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని, పొత్తులతో కలిసి వచ్చే వారిని స్వాగతిస్తామని, లేదంటే పంచాయితీ ఎన్నికల్లో మాదిరిగానే ఒంటరి పోరుకైనా సిద్ధమే అని చెప్పారు. సిపిఐది ఏముంది అంటూ కొందరు విమర్శలకు దిగుతున్నారని, ఇలాంటి విమర్శలు మానుకోవాలని చెప్పారు. ఎవరి సత్తా వారికి ఉంటుందని, మా సత్తా ఎంటో పంచాయితీ ఎన్నికల్లో చూపించామని చెప్పుకొచ్చారు. గడిచిన స్థానిక ఎన్నికల్లో మేజర్ గ్రామ పంచాయితీలను సిపిఐ కైవసం చేసుకుందని, అవాకులు చెవాకులు పేలే వారికి ఇది గుణపాఠం కాదా అన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు

మిగతా 2లో..

## ప్రతీ అక్షరం ప్రజల పక్షాన నిలవాలి

**- పత్రికలు ప్రజలకు**
**- ప్రభుత్వానికి వారధులు**
**- ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణలో కూనంనేని**



2 లో

## రెండో రోజు కొనసాగిన జాతీయ కబడ్డీ పోటీలు



**ప్రజాపక్షం/మణుగూరు :** తెలంగాణ రాష్ట్రంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69 వ అండర్ 17 బాలుర జాతీయ కబడ్డీ పోటీల్లో భాగంగా గురువారం జరిగిన రెండో రోజు మ్యాచ్‌లు ఉత్కంఠ భరితంగా సాగి క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయి విద్యా సంస్థల జట్లు అత్యంత పోటీతత్వంతో తలపడుతూ విజయం కోసం హోరాహోరీగా

మిగతా 2లో..

# త్యాగాల చరితకు వందేళ్లు

(మొదటిపేజీ తరువాయి) సముద్రంలో రెండువేల టిఎంసిలు కలుస్తు న్నాయని బేషజాలకు పోకుండా పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా జల వివాదాలను పరిష్కరించుకోవాలని రెండు ప్రభుత్వాలు ఇందుకు పూను కోవాలని రామకృష్ణ సూచించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తుందన్నారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తానని చెబుతున్న చంద్ర బాబు నిర్వాసితులకు పరిహారం ఎందుకు చెల్లించడం లేదని ఆయన ప్రశ్నించారు. 72 శాతం ప్రాజెక్టు పూర్తయిందని ప్రభుత్వ లెక్కలే చెబు తున్నాయి కానీ పరిహారం చెల్లింపు మాత్రం 21 శాతం మాత్రమే జరిగిం దని ఇలా ఎందుకు జరుగుతుందని రామకృష్ణ ప్రశ్నించారు. పోలవరం నిర్వాసితుల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఆం దోళన చేపడతామన్నారు. పోలవరం ముంపు మండలాల్లో పర్యటించి త్వరలో పోరాట కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**కార్పొరేట్ల కోసమే కగార్...**

కార్పొరేట్ శక్తులకు ఖనిజ సంపదను కట్టబెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను తీసుకు వచ్చిందని రామకృష్ణ ఆరోపించారు. బూట కపు ఎన్‌కౌంటర్ల పేరుతో మావోయిస్టులను కాల్చి చంపుతున్నారని ఈ క్రమంలోనే హిడ్మాను కూడా ఆంధ్రప్రదేశ్‌లో కాల్చి చంపారని ఆయన తెలిపారు.

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా నిరంకుశంగా వ్యవహ రిస్తున్నారని మావోయిస్టుల కారణంగా రక్షించబడిన అటవీ సంపదను ఇప్పుడు కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రశ్నించే వారిని అర్బన్ నక్సలైట్ల పేరుతో నిర్బంధాలకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. బిజెపి నిర్బంధాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాడాల్సిన బాధ్యత వామపక్షాలతో పాటు అన్ని ప్రజాతంత్ర శక్తులపై ఉందని రామ కృష్ణ తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె జానిమియా, బిజి క్లెమెంట్, పోటు కళావతి, తాటి వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఏవైనా సిపిఐదే హవా

(మొదటిపేజీ తరువాయి)

కోసం ప్రభుత్వాన్ని ఒప్పించామని, ఆ నాటి నుండి నేటి వరకు కోట్లాది రూపాయ నిధుల తీసుకొచ్చి అభివృద్ధికి పాటుపడుతున్నామని అన్నారు. గత 20 సం.లుగా మున్సిపల్ ఎన్నికలు జరగకుండా కొందరు రాజ కీయ నాయకులు అడ్డుకున్నారని, వారి స్వలాభం కోసం ఈ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, అభివృద్ధిని అడ్డుకున్నారని మండిప డ్డారు. కుప్పిగంతులు ఎంతో కాలం సాగవని, అన్ని రోజులూ ఒకేలా ఉండవని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమానికి తొలినాళ్ల నుండి సిపిఐ కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారానికి పదవులున్నా లేకున్నా కృషి చేశామని, ఇప్పుడు ఎంఎల్‌ఏగా నియోజకర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అరాచక పాలన సాగిన రోజుల నుండి ప్రజలకు విముక్తి కలిగిందని, ప్రజలు ప్రశాంతతను కోరుకుంటున్నా రని, ధౌర్జన్యాలు, దోపిడీలు, కబ్జాలు లేని జనరంజక పాలన ప్రస్తుతం ఇక్కడ సాగుతోందని చెప్పారు. ప్రశాంతతకు మారుపేరుగా మారిన ఈ ప్రాంతంలో గందరగోళం సృష్టించాలని ఎవరు ప్రయత్నించినా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని, ఎంతటి వారినైనా ఉపేక్షించ



బోమని హెచ్చరించారు. రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ బలపరి చిన అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పనిచేయాలని, అత్యధిక స్థానా లను కైవసం చేసుకునేందుకు పాటుపడాలని సూచించారు. ఇందు కోసం ఇప్పటి నుండే ప్రణాళికలు రచించి డివిజన్లలో పని చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, వి పూర్ణ చంద్ర రావు, సలిగంటి శ్రీనివాస్, కందుల భాస్కర్, రాహుల్, ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు, డివిజన్ల కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా 18న బహిరంగ సభ



బైక్‌ర్యాలీలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి

ప్రజాపక్షం/చింతకాని : జనవరి18న జరిగే సభకు చింతకాని మండ లం నుంచి ఊరువాడ దండులా కదలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు కోరారు.సిపిఐ శతవసంతాల ముగింపు సభ జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన బైక్ ర్యాలీని గురువారం చింతకాని మండలం వందనంలో ఏపూరి ప్రారంభించారు. వందనం నుంచి ప్రారంభమైన ర్యాలీ అన్ని గ్రామాల్లో కొనసాగింది. ఈ సంద ర్భంగా జరిగిన సభల్లో ఏపూరి మాట్లాడుతూ కమ్యూనిజం అజేయ మని..మరో వందేళ్ళ ప్రజల హృదయంలో కమ్యూనిజం నిలిచి ఉంటుం దన్నారు. సిపిఐ ఆవిర్భావం నుంచి అనేక నిర్భందాలను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచిందన్నారు.సంఘటిత, అసంఘటిత కార్మికుల సమ స్యలతో పాటు రైతులు , యువజనులు మహిళ , విధ్యార్థి, వ్యవసాయ కార్మిక సమస్యలపై చారిత్రక పోరాటాలు చేసి అపూర్వ విజయాలను సాధించిందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సువర్ణాక్షర లిఖితమని ఈ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని సాయుధ పోరాటం తెలంగాణ సమాజం పై తీవ్ర ప్రభావం చూపిందని, ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చి జన జీవితంలో గొప్ప మార్పు తెచ్చిందన్నారు. వందేళ్ల సుధీర్ఘ పోరాటాన్ని నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవి ష్యత్తు పోరాటాలకు ప్రజలను సిద్ధం చేసేందుకు 2026 జనవరి 18న ఖమ్మంలో చారిత్రక సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 18న సాయంత్రం నాలుగు గంట లకు డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాదిమందితో బహి రంగ నిర్వహిస్తున్నామని ఈ సభకు తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షి ణాది రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలిరానున్నారు. ఈ సభను జయప్రదం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, పావులూరి మల్లిఖార్జున రావు, కూచిపుడి రవి, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, చిన్నమండవ, బస్వాపురం సర్పంచ్‌లు పర్సా రామచంద్రరావు, ఆవుల నర్సింహా రావు, నాయకులు కొల్లి సీతయ్య, తాళ్ళూరి యాదగిరి, సింగారపు సత్య నారాయణ, కొల్లి రవి, గోగుల ఆది, తుపాకుల లక్ష్మీ నారాయణ, పది మల వెంకటనర్సయ్య, అమర్లపుడి వెంకన్న, తుళ్లూరి శ్రీనివాసరావు, ఆవుల పుల్లారావు,అమర్లపుడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజాల వినియోగం నిషిద్ధాం

ప్రజాపక్షం/పెనుబల్లి: చైనా మాంజా వినియోగ విక్రయాలపై అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పతంగులు ఎగురవేసేం దుకు చైనా మాంజాలు వినియోగం నిషిద్ధమని, వాటిని అమ్మినా, విని యోగించినా కఠినమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికా రులు హెచ్చరించారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండలం వీఎం బంజర్ సెంటర్లోని ఫ్యాన్సీ షాపులను, ఇతర దుకాణాలను తనిఖీ చేశారు. ప్రమాదకర మాంజాలను ఉపయోగించడం ద్వారా అవి తగిలి మనుషులకు గాయాలు ఏర్పడతాయని కొన్ని సమయాల్లో ప్రాణ పాయం కలిగిస్తాయని, అంతేకాకుండా పశుపక్షాదులకు హాని కలిగిస్తా యని, పక్షి జాతులు అంతరించి పోతాయని అటవీ అధికారులు వివరిం చారు. అట్టి వాటిని విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని షాపు యజమానులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ సురేష్, ఎఫ్ బిఒ మస్తాన్ రావు, అరుణ తదిత రులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో సిపిఐ మోటార్ సైకిల్ ర్యాలీ

ప్రజాపక్షం/ ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జన వరి 18న జరిగే బహిరంగ సభ జయప్రదం కోరుతూ గురువారం ఖమ్మంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బైపాస్ రోడ్డు సిపిఐ కార్యాలయం వద్ద ర్యాలీని సిపిఐ నగర కార్య దర్శి ఎసెకె జానిమియా జెండా ఊపి ప్రారంభించారు. సిపిఐ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ బైపాస్ రోడ్డు మీదుగా బస్‌డిపో, మయూరిసెంటర్, పాత బస్టాండ్, జెడ్పిసెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా సిపిఐ కార్యాలయంకు చేరుకుంది. ఈ ర్యాలీని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ జనవరి 18న జరిగే సభ సిపిఐ వందేళ్ల పోరాటాన్ని మరోసారి ప్రజల ముందుకు తేనుందన్నారు. దశాబ్దాల పాటు సాగిన పోరాట చరితను నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ సభ దోహదపడుతుందన్నారు. లక్షలాది మంది పాల్గొనే ఈ సభకు సిపిఐ నాయకత్వంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా హాజరుకానున్నారని సురేష్ తెలిపారు. వందేళ్ల ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగే ఈ సభ సందేశాన్ని ఇంటింటికి ప్రతి వ్యక్తికి తెలిపే కార్యక్రమంలో భాగంగా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని సురేష్ తెలిపారు. ఈ ర్యాలీలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, నాయకులు వరదా నర్సింహారావు, తాటి నిర్మల, బోదా వీరన్న, జ్వాలా నర్సింహారావు, మమత, శంకర్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ అక్షరం ప్రజల పక్షాన నిలవాలి

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ప్రజాపక్షం దిన పత్రికలో వచ్చే ప్రతీ అక్షరం ప్రజల పక్షాన నిలబడాలని ,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రజాపక్షం 2026 క్యాలెండర్‌ను ఆయన బుధవారం రాత్రి సుజాతనగర్ మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషాతో కలిసి ఆవిష్కరించారు. సిపిఐ శత వసంత ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రచార జాత ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన ఆయన క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలు పతనమైపో తున్న ఈ రోజుల్లో ఆ విలువలను కాపాడే నిలువుటద్దంగా, అన్యాయాన్ని ప్రశ్నించే పత్రికగా ఈ ప్రజాపక్షం నిలవాలన్నారు. కొత్తపుంతలు తొక్కుతున్న మీడియా రంగంలో మారుతున్న కాలా నికి అనుగుణంగా మార్పులు చేసుకుంటూ ప్రజాపక్షం ప్రజల పత్రికకా పరిడమిల్లాలని ఆకా క్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పి.ఎస్.ఆనంద్, సుజాతనగర్, పాల్వంచ రిపోర్టర్లు మేకల వెంకటేష్, వెంకట నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ము త్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, సలగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, భూక్య ధస్రు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి ముర ళీ, గనిగల వీరస్వామి, ఉప్పుశెట్టి రాహుల్, వీశంశెట్టి పూర్ణచంద్రరావు, కొమారి హన్మంతరావు, ఫహీం, జక్కుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన జాతీయ కబడ్డీ పోటీలు

(మొదటిపేజీ తరువాయి)

పోరాడాయి. ఉదయం సెషన్‌లో మధ్యప్రదేశ్ 5040తో పంజాబ్‌పై, విద్యాభారతి 5540తో కేవీఎస్‌పై, ఒడిశా 5243తో చండీగఢ్‌పై గెలుపు సాధించాయి. ఆంధ్రప్రదేశ్ 7043తో త్రిపురపై ఘన విజయం సాధించగా, పుదుచ్చేరి 6046 తో సీబీఎస్‌ఈను మట్టికరిపించింది. తెలంగాణ జట్టు 4640తో తమిళనాడుపై విజయం సాధించగా, కర్ణాటక 4035తో ఢిల్లీని, మహారాష్ట్ర 41 34తో హిమాచల్ ప్రదేశ్‌ను ఓడించాయి. రాజస్థాన్ జట్టు 3422 తేడాతో ఉత్తరాఖండ్‌పై గె లుపొందింది. మధ్యాహ్నం సెషన్‌లో హర్యానా 7125తో కేవీఎస్‌పై ఆధిపత్యం చూపింది. మధ్యప్రదేశ్ 5235తో ఎన్వీఎస్‌ను, మణిపూర్ 4934తో జార్ఖండ్‌ను, సీబీఎస్‌ఈ 3935తో పశ్చి మ బెంగాల్‌ను ఓడించాయి. గుజరాత్ 3832తో జమ్మూ అండ్ కాశ్మీర్‌పై, కేరళ 3935తో సీబీఎ స్‌ఈ వెల్ఫేర్‌పై గెలుపొందాయి. ఉత్తరప్రదేశ్ 3432తో ఛత్తీస్‌గఢ్‌పై విజయం సాధించగా, విద్యా భారతి 4938తో అస్సాం, పంజాబ్ 5934తో ఎన్వీఎస్‌పై ఘన విజయాలు సాధించాయి. రెండో రోజు మ్యాచ్‌లలో ఆటగాళ్లు ప్రదర్శించిన శక్తి, నైపుణ్యం, వ్యూహాత్మక ఆటతీరు ప్రేక్షకులను ఉత్సాహపరిచిందని నిర్వాహకులు తెలిపారు. రాబోయే రోజుల్లో పోటీలు మరింత ఉత్కం ఠభరితంగా కొనసాగనున్నాయి.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

ప్రజాపక్షం/పాల్వంచ : మున్సిపాలిటి శ్రీనివాసకాలనిలో గల శ్రీనివాసగిరి పై వెంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీదేవి, భూదేవిల ఏబ్రహ్మోత్సవాలను మార్చి నెల 14 నుండి 17వ, తేదీ వరకు అంగరంగ వైభవోపేతముగా నిర్వహించబోతున్నామని ధర్మకర్తల మండలి సమాజం సభ్యులు చెప్పారు. గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 11వ, తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల శుభ లేఖలు ఆవిష్కరణ మరియు నారసింహ మహాసుదర్శన హోమం నిర్వహిస్తున్నామని తెలిపారు. నెల చివరి వారంలో ప్రచార రథం, వాల్ పోస్టర్‌ల ఆవిష్కరణ, మార్చి 8వ, తేదీన సుమారు మూడు వేయిల మంది మహిళా భక్తులచే పసుపు కొట్టే కార్యక్రమం, టీజర్ ఆవిష్కరణ ఉంటుం దన్నారు. మార్చి 13న, శ్రీనివాస నగర సంకీర్తన, పట్టణంలో బైక్‌లతో ర్యాలీ, 14వ, తేదీన అకు రార్పనతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 17న, ముగుస్తాయన్నారు.మార్చి 15వ, తేదీన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణాన్ని అద్యంతం అత్యంత వైభవోపేతముగా కన్నుల పండువలా జరుగుతుందని అనంతరం అన్న ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 16, 17వ, తేదీ లలో మహాపూర్ణాహుతి, మహాదాశీర్వచనం, పురవీధులలో తిరువీధి మరియు మూడు రోజులు సాంస్కృతిక తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కావునా ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవదేవుని కృపకు పాత్రులై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు ఊకె భద్రయ్య, తాటికొండ శ్రీలత, గౌరవ సలహాదారులు వంకధారి నరసింహకుమార్, ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఆరుట్ల లక్ష్మణాచారి, కోశాధికారి పిట్టల లక్ష్మిరెడ్డి, ఆలయ పురోహితులు తోలేటి నాగేష్‌శర్మ, ఆరుట్ల ఫణిరాజు,పిఆర్‌ఓ ఆవుకు జయప్ర కాష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ



**-అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ల జారీ**
**-బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు**
**- దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలో దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా నెల రోజులు ఆలస్యంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమాల అమలులో ఖమ్మంజిల్లా యంత్రాంగం ముందంజలో ఉంటుందన్నారు. దివ్యాంగుల వివాహ ప్రోత్సాహకం సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, జిల్లాలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన దివ్యాంగ జంటలకు సంబంధిత వివాహ ప్రోత్సాహకం త్వరగా అందేలా చూడాలన్నారు. స్కాలర్‌షిప్, దివ్యాంగులకు అవసరమైన పరికరాల పంపిణీలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అర్హులైన దివ్యాంగులందరికీ పారదర్శకంగా సదరం సర్టిఫికెట్లు అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో కంటి చూపు సమస్య వల్ల బిడ్డను పాఠశాలకు పంపడం లేదని ఒక దరఖాస్తు వచ్చిందని ఖమ్మం జిల్లాలో కంటి చూపు సమస్య ఉన్న పిల్లల కోసం ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని దీనిని త్వరలో ప్రారంభిస్తామన్నారు. వీధి వ్యాపారాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యతనివ్వాలని ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాలిటీలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల్లో ఐదు శాతం దివ్యాంగులకు అమలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. దివ్యాంగులకు ఆత్మగౌరవ భవనం కు మంత్రి అనుమతితో త్వరలో భూమి కేటాయింపు చేస్తామన్నారు. నూతన మీ సేవ కేంద్రాల ఏర్పాటులో దివ్యాంగులకు ఐదు శాతం అందేలా చూస్తామన్నారు. కేంద్రం అమలు చేసే వివిధ పథకాలను కూడా పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. హైదరాబాద్ కలెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలో తాను బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేశానని ఖమ్మం జిల్లాలో కూడా నిబంధనల ప్రకారం పారదర్శకంగా బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేసేందుకు త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగ క్రీడా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి ఆటల పోటీల్లో మొదటి, రెండవ స్థానంలో నిలిచిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. దివ్యాంగులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి విజేత, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో వేణుమాధవ్, డిహెచ్‌ఈడబ్ల్యూ సమీన్, దివ్యాంగ సంఘ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో వ్యక్తి అరెస్ట్



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** సోషల్ మీడియాలో చిన్న పిల్లల అశ్లీల (చైల్డ్‌పోర్నోగ్రఫీ) వీడియోలను చూసి షేర్ చేస్తున్న వ్యక్తిని సైబర్‌క్రైం పోలీసులు అరెస్ట్ చేసినట్లు పోలీసు కమిషనర్ సునిల్‌దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంకు చెందిన వి.నిరంజన్ నేషనల్ సెంటర్‌ఫర్‌మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లోయిటెడ్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో సోషల్ మీడియాలో జరిగే మానిటరింగ్‌లో భాగంగా ఫెస్‌బుక్‌లో చైల్డ్ పోర్నోగ్రఫీ చూసి షేర్ చేస్తున్నాడు. చైల్డ్ సెక్స్‌వల్ ఎక్స్‌ప్లోయితతిన్ అండ్ అబ్యూస్ మెటీరియల్ కంటెంట్ ఆధారంగా గుర్తించిన సైబర్ పోలీసులు అతనిపై కేసునమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు సిపి తెలిపారు. ఇందులో భాగంగా ఎవరైనా ఇంటర్‌నెట్, ఆన్‌లైన్, సోషల్‌మీడియాలో చైల్డ్ పోర్నోగ్రఫీ గురించి సెర్చ్ చేసినా, చూసినా, షేర్‌చేసినా చట్టప్రకారం నేరస్తులవుతారని తెలిపారు. ఈ కేసును దర్యాప్తు చేసి ఛేధించిన సైబర్ క్రైం డిఎస్‌పి ఫణిందర్, సిఐ కె నరేష్, ఎస్సైలు రంజిత్‌కుమార్, విజయకుమార్, స్టేషన్ సిబ్బందిని సిపి సునిల్‌దత్ ఈ సందర్భంగా అభినందించారు.

# ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో గరికపాడు మరింత అభివృద్ధి



**ప్రజాపక్షం/వైరాః** వైరా మండలం గరికపాడు గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ లక్కిరెడ్డి నాగలక్ష్మి ప్రభాకర్‌రెడ్డి సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డి నాగలక్ష్మి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ గ్రామాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయనున్నారని, గ్రామ అభివృద్ధికి పనిచేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క గ్రామాల అభివృద్ధికి పెద్ద ఎత్తున సహకారాలు అందిస్తున్నారని, పేద ప్రజల అభివృద్ధి కొనసాగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు రగ్గుల పంపిణీ



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలం మిట్టపల్లి, అంబేద్కర్ నగర్‌కాలనీలో స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు, ఉపసర్పంచ్ అంబటిపూడి శ్రీను ఆధ్వర్యంలో నిరుపేదలకు 75 రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. ఫౌండేషన్ వారు వృద్ధులకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్నందుకు ఫౌండేషన్ చైర్మన్ శ్రీవల్యకి, దాతలు వరకా రామారావుకి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు రామారావుని పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొండా దుర్గయ్య, బూరుగు చార్లెస్, అంబటిపూడి కిషోర్, కొండా గోపినాథ్, అభిరామ్, ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్లి రామకృష్ణ, వేము దినకర్, మర్రెల వెంకటేశ్వరరావు, ముజీమ్ పాల్గొన్నారు

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల విజయవంతానికై బైక్ ర్యాలీ





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మం నగరంలోని ఈ నెల 18న నిర్వహించనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల విజయవంతానికై ఖమ్మంరూరల్ మండలంలో గురువారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని పోలెపల్లి సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రారంభమైన ర్యాలీ పల్లెగూడెం వైపు నుంచి తీర్థాల మీదుగా పడమటితండా, కామంచికల్, దారేడులో తిరిగింది. అక్కడి నుంచి మంగళగూడెం మీదుగా తనగంపాడు, గూడూరుపాడు మీదుగా ఎంవీ,పాలెం, కాచిరాజుగూడెం, ఆరెకోడు, ఆరెకోడుతండా, చింతపల్లిలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు అజ్మీరా రామ్మూర్తి నాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకుడు జగన్, పాలేరు నియోజవకర్గ సిపిఐ నాయకుడు లింగా వెంకటనారాయణ, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్ష శిబిరం



**ప్రజాపక్షం/వైరాః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్‌ద్యోగుల సంఘం వైరా మండల శాఖ ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి ఖమ్మం వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సమీప దృష్టి దూర దృష్టి తలనొప్పి కోయకండ కంటి శుక్లం నిర్ధారణ పరీక్షలు, బిపి, షుగర్, థైరాయిడ్ ఉన్నవారికి రెటీనా గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మ్యాచ్ విజన్ కంటి వైద్య నిపుణులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ బోనకల్ :** ఈ నెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ధి ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో వంగల కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో జనవరి 18న శతాబ్ధి ఉత్సవాల ముగింపు సభను నిర్వహిస్తున్నట్లు, ఈ సభలో సిపిఐ జాతీయ, రాష్ట్ర నేతలు, సిఎం రేవంత్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని, ఈ సభకు వేలాది సిపిఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, గ్రామశాఖ నాయకుఉలు ఒంగాల బ్రహ్మం, మరీదు మల్లయ్య, మీద నాగేశ్వరరావు, గుడిద వెంకటేశ్వర్లు, వంగాల గోపి, రామకృష్ణ, ఒంగోలు భిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలం కేశవపురం గ్రామంలో గురువారం ఉదయం 6గంటల నుండి ఎఇఓలు ముందస్తుగా గ్రామంలో యూరియా కూపన్లు రైతులకు పంపిణీ చేశారు. మండల వ్యవసాయాధికారి ఎండి.తాజుద్దీన్ పర్యవేక్షణలో ప్రశాంతంగా యూరియా పంపిణీ జరిగింది. కేశవపురం గ్రామంలో యూరియాను గ్రామ సర్పంచ్ వనిగండ్ల మాధవరావు, ఉపసర్పంచ్ సాధం రమేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ హసీనా, గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు, వార్డు సభ్యులు చిన్నంశెట్టి శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుడు అకాల మృతితో గొల్లగూడెంలో విషాదం



**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన 3వ వార్డు సభ్యుడు గొల్లమందల శ్రీనివాసరావు(34) విద్యుత్ షాక్‌తో మృతి చెందటంతో ఆ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. గొల్లగూడెం మంగాపురం మధ్యలో ఉన్న కౌలు భూమి మూడెకరాల సాగు నిమిత్తం పంట పొలానికి వెళ్లాడు. పొలానికి నీరు పెట్టే సమయంలో పొలంలో ఉన్న మోటార్ ఫీజు వేసే సందర్భంగా విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ వార్త తెలుసుకున్న కుటుంబసభ్యులు దిగ్ర్భాంతికి గురై కన్నీరుమున్నీరు విలపించారు. మృతునికి భార్య, పాప, బాబు ఉన్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో 3వ వార్డు సభ్యునిగా గెలుపొందిన శ్రీనివాసరావు రాజకీయాలకతీతంగా ప్రజల మనిషి కావడంతో గొల్లగూడెం ప్రజలు విషాదంలో మునిగారు. మృతునికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన నివాళులర్పించారు.

## విద్యుత్ వినియోగదారులకు సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** విద్యుత్ వినియోగదారులకు సమస్యలు లేకుండా సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యమని సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి అన్నారు. విద్యుత్ శాఖ ఏడిఈ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో డి ఈ ఈ రాములు పర్యవేక్షణలో మండల పరిధి లోని గంగారం సబ్ స్టేషన్ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సు లో సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణు గోపాల చారి మాట్లాడుతూ సత్తుపల్లి, వేంసూరు మండలాల పరిధిలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సు దృష్టికి పలు సమస్యలు వచ్చాయన్నారు. కేబుల్ డ్యామేజులు, కరెంటు పోల్స్ నుంచి గృహ సముదాయాలకు విద్యుత్ సరఫరా వైర్ మార్పులు, సర్వీస్ వైర్ షిఫ్టింగులు, కరెంటు పోల్స్ నుంచి ఇంటి విద్యుత్ కనెక్షన్ మధ్య దూరం ఉండటం వలన వేలాడుతున్న వైర్ల గురించి, అప్ అండ్ డౌన్ వోల్టేజ్ లు తదితర ప్రాబ్లమ్స్ పై విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. విద్యుత్ వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు అన్ని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఈ లు శరత్, హనుమంతరావు, అనిల్ , అంకారావు, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## యాగంటి మృతి పార్టీకి తీరని లోటు

**-మాజీ ఎంపీ నామా, మాజీ ఎమ్మెల్యే సండ్ర**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీను అకస్మిక మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని వ్యాఖ్యానించారు మాజీ ఎంపి నామా,మాజీ ఎమ్మెల్యే సండ్రలు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యాగంటి చికిత్స పొందుతూ గురువా రం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు మండల పరిధిలోని రామనగరం గ్రామంలో గల యాగంటి నివాసానికి చేరుకుని యాగంటి శ్రీను పార్థివదేహంపై పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. యాగంటి శ్రీను అకస్మిక మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని వ్యాఖ్యానించారు. కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని, అవసరమైన సమయంలో అన్ని విధాలుగా సహకారం అందిస్తామనే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మాజీ సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ ఆత్మ చైర్మన్‌లు శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, వనమా వాసు, మాజీ జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, టౌన్ ప్రెసిడెంట్ షేక్ రఫీ, చాంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, సుంకర వాసు, యాస రాంబాబు, మాధురి మధు, అయూబ్ పాషా, అజర్, మోటపోతుల నాగేశ్వరరావు, కామా శాంసన్, మోటపోతుల వెంకటేశ్వరరావు, సాలి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనంగా చేపల వేటకు యత్నం



**ప్రజాపక్షం/ బోనకల్ :** కలకోట గ్రామ పరిధిలోని చేపల చెరువులో దొంగతనంగా చేపలు పట్టేందుకు దొంగలు చేసిన ప్రయత్నాన్ని మత్స్యశాఖ సహకార సంఘం సభ్యులు అడ్డుకున్నారు. అర్ధరాత్రి సమయంలో చెరువులోకి చొరబడి పెద్ద ఎత్తున చేపలను పట్టేందుకు కొంతమంది దుండగులు ప్రయత్నించినట్లు స్థానికులు తెలిపారు. అనుమానాస్పద కదలికలను గమనించిన గ్రామస్తుల వెంటనే చెరువు వద్దకు చేరుకుని దొంగలను తరిమికొట్టారు. అయితే వారు ఉపయోగిస్తున్న వలలు, బుట్టలు, ఇతర చేపల వేట సామాగ్రిని గ్రామస్తులు స్వాధీనం చేసుకున్నారు. దుండగులు మాత్రం చీకటిని ఆసరాగా చేసుకుని అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. గత కొంతకాలంగా చేపల చెరువులపై దొంగల కన్ను పడుతుండటంతో యజమానులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెరువుల భద్రల కల్పించాలని, రాత్రివేళల్లో గస్తీ పెంచాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం



**ప్రజాపక్షం/చింతకాని :** తిరుమలాపురం గ్రామంలో గత వారం రోజులుగా నడుస్తున్న నాగులవంచ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల శీతాకాల ఎన్ఎస్ఎస్ శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలో సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, మొక్కలు నాటడం, వైద్యశిబిరాలు ర్యాలీలు నిర్వహించడం వంటి కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొని గ్రామీణ పరిసరాలతో మమేకం అయ్యారని జీవితంలో కూడా సమాజ సేవలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్‌బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఉమా , గ్రామస్థులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో బెల్ట్ మాఫియా..!

**-అర్ధరాత్రి వరకు విచ్చలవిడిగా మద్యం విక్రయాలు**
**-చిత్తవుతున్న కుటుంబాలు**
**-ముందే తనిఖీలకు వస్తున్నామని సమాచారం ఇస్తున్న అధికారులు**
**-ఎక్సైజ్ కమిషనర్ దృష్టిసారించాలని వేడుకోలు**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో మద్యం మాఫియా బెల్ట్ దందా జోరుగా కొనసాగుతుంది. అర్ధరాత్రి దాటిన కూడా మద్యం విక్రయాలు సమయపాలన లేకుండా అమ్మకాలు జరుగుతూ ఉన్నాయి. బెల్ట్ మాఫియతో యువత మద్యం మత్తుకు సమయపాలనతో సంబంధం లేకుండా బానిస అవుతుంది. మద్యం షాపుల నిర్వాహకుల కనుసైగల్లోనే బెల్టు దందా మున్సిపాలిటీలో జోరుగా కొనసాగుతుందని చెప్పవచ్చును. గల్లా గల్లీకి బెల్ట్ షాపు కనిపిస్తూ ఉంది. ఈ బెల్ట్ షాపుల్లో విక్రయాలు పూర్తిగా నిబంధనలకు వ్యతిరేకంగా కొనసాగుతున్నాయి. పట్టించుకోవాల్సిన అధికార యంత్రాంగం నామమాత్రంగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటుంది.

### తనిఖీలకు వస్తున్నామని ముందే సమాచారం ఇస్తున్న అధికారులు...

ఎవరైనా తమ ప్రాంతంలో బెల్టుషాపులు రాత్రింబవళ్లు అమ్మకాలు జరుపుతున్నారని ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని సమాచారం అందిస్తే తనిఖీలకు వచ్చే ముందే సంబంధిత వైన్ షాపుల నిర్వాహకుల ద్వారా బెల్టు షాపు నిర్వాహకులకు తనిఖీలకు వస్తున్నామని సమాచారాన్ని ఎక్సైజ్ అధికారులు ముందుగానే అందిస్తున్నారు అనే వాదన బలంగా వినిపిస్తుంది. బెల్టు షాపులు నిర్వహణను అడ్డుకోవాల్సిన ఎక్సైజ్‌శాఖ అధికారులే దాడలకు వచ్చి దాడులు నిర్వహించి వెళ్లామని చెప్పుకోవడానికేనా అనే ప్రశ్న కూడా ఇప్పుడు వైరాలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల కాలంలో కొందరు ఎక్సైజ్ అధికారులకు బెల్టు షాపులపై ఫిర్యాదు చేసినప్పటికీ ఆ తర్వాత వైన్స్ షాపులకు నిర్వాహకులకు తనిఖీలకు వస్తున్నాం జాగ్రత్త ఉండమని సమాచారం అందించి వచ్చి తనిఖీలు నిర్వహించి పోతారే తప్ప ఆ బెల్టు షాపులను ప్రోత్సహిస్తుంది ఎక్సైజ్ శాఖనా? మరి ఎందుకు ఎక్సైజ్ శాఖ బెల్టు షాపుకు నియంత్రణపై చర్యలు తీసుకోలేక పోతుంది.

### చిత్తవుతున్న చిన్న కుటుంబాలు...

కష్టపడి పిచేసి వచ్చిన చిన్న చిన్న కుటుంబాలు బెల్టు షాపులతో చిందరవందర అవుతున్నాయని చెప్పవచ్చును. సాయంత్రం వరకు పనిచేసిన కొందరు వైన్‌షాపులు బంద్ చేసిన తర్వాత బెల్టు షాపులకు పరిగెత్తుతున్నారు. కష్టపడి తీసుకొచ్చిన డబ్బులు మద్యానికి సరిపోతున్నాయని ఆ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది తెల్లవారులు తాగి కుటుంబ సభ్యులతో గొడవలు పడుతున్న సందర్భాలు ఎన్నో వైరాలో జరుగుతూ ఉన్నాయి

### ఎక్సైజ్ కమీషనర్ దృష్టి సారించాలంటున్న ప్రజలు...

ఖమ్మం జిల్లా ఎక్సైజ్ కమీషనర్‌జర వైరా మున్సిపాలిటీలో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్టు షాపుల వైపు చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఎందుకు అంటే వైరా మున్సిపాలిటీలో బెల్టు షాపులో నియంత్రణలో అధికారులు పూర్తిస్థాయిలో జోక్యం చేసుకోకుండా మామూలుగా వచ్చామా తనిఖీలు చేశామా పోయామని దూరంలో ఉన్నారు అనే వాదన ప్రజల నుంచి వినపడుతుంది. పూర్తిస్థాయిలో బెల్టు షాపులు నివారించి ప్రజలను కాపాడాలని కోరుకుంటున్నారు.

# ఈ బాధలు తీరెదెన్నడో..!

**- రేషన్ బియ్యం కోసం వృద్దుల, మహిళ ఇక్కట్లు**
**- తాత్కాలిక షాపుతో తూతూమంత్రంగా పంపిణీ**
**- ఏండ్ల సమస్యతో రేషన్ దారుల ఇబ్బందులు**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** దారిద్ర రేఖకు దిగువనున్న వారికి రెండు పూటల కడుపు నింపేందుకు ప్రభుత్వాలు చౌక దుకాణాల ద్వారా బియ్యం అందిస్తున్నాయి. రెక్కల కష్టంపై జీవిస్తున్న వారు నెలలో 1నుంచి 15రోజులలో ఏదో ఒక సమయంలో బియ్యం తీసుకునేందుకు అవకాశం కల్పించాయి. కానీ ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లోని ప్రజల రేషన్ సమస్య దేవుడు వరమిచ్చిన పూజరి కరుణించని చందంగా మారింది. గురువారం రేషన్ కోసం మహిళలు, వృద్దులు గంటల తరబడి పడిగాపులు కాసిన తీరు వ్యవస్థనే వెక్కిరించింది. తాత్కాలిక షాపు కావడంతో డీలర్ ఉదాసినవైఖరితో ఈ ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో తక్కువ మోతాదులో బియ్యాన్ని తీసుకొచ్చి ఖాళీ చేసి చేతులు దులుపుకున్నారు. ఈ వ్యవహారానికి కారణం కూడా లేకపోలేదని, పెద్దతండాలోని తన షాపుకు రావాలనే నేపంతో చేసి ఉంటాడని కార్డుదారులు ఆరోపిస్తున్నారు.

### ఏండ్లుకావొస్తున్న నో రేషన్‌షాప్...

అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్న చందంగా ఉంది వరంగల్‌క్రాస్‌రోడ్ రేషన్ షాపు ఏర్పాటు వ్యవహారం. ఎందుకంటే రేషన్‌షాప్ ఏర్పాటుకు మోక్షం కుదిరినప్పటికీ ప్రస్తుతం రేషన్ పోస్తున్న డీలర్ కోర్టుకి వెళ్లి తనకే కావాలని స్టే తెచ్చుకున్నాడు. అలా రేషన్‌షాప్ రావాల్సిఉన్నప్పటికీ రాకుండా ఆగిపోయింది. అది వెకెట్ అయిన తర్వాత గత ప్రభుత్వం హయంలో నూతన రేషన్ షాపులు మంజూరు చేశారు. ఈ క్రమంలోనే వరంగల్‌క్రాస్‌రోడ్డుకి రేషన్‌షాప్ మంజూరవుతుందని అందరూ అనుకున్నారు. కానీ తప్పుడు నోటిఫికేషన్‌తో ఆ షాపు ఇతర ప్రాంతానికి వెళ్లి పోయి మరోసారి నిరాష మిగిలింది. ఇది తప్పుడుగా వెళ్లిందా? లేకుంటే ఏదైన శక్తులు పనిచేశాయా? అనేది ఆ సందర్భంలో తీవ్ర చర్చనీయాంశం సైతం అయ్యింది. 400కు పైగా కార్డులున్నప్పటికీ ప్రజలు పొరుగు ప్రాంతానికి వెళ్లి బియ్యం తెచ్చుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉచిత బియ్యం కోసం డబ్బులు ఖర్చు చేసుకోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

### మూడుసార్లు బియ్యం కోసం వచ్చాను : పద్మ, బాధితురాలు



తను రేషన్ కోసం మా ఇంటి దగ్గరు నుంచి మూడు సార్లు నడుచుకుంటూ వచ్చాను. గంటల తరబడి చూస్తున్నప్పటికీ బియ్యం పోసే దిక్కె కనిపించడం లేదు. సమయ్యం కూడా అయిపోయింది. తమను ఇలా ఇబ్బందిపెట్టడం సరికాదు.

### ఒక్కరోజే ఇస్తున్నాడు : వాణి, బాధితురాలు



మాకు రేషన్ కార్డు ఉన్ననాటి నుంచి ఇవే కష్టాలను ఎదుర్కుంటున్నాము. గతంలో పెద్దతండకు వెళ్లి బియ్యం తెచ్చుకునేవారిమి. ఇప్పుడు ఇక్కడ తాత్కాలికంగా ఇస్తున్నప్పటికీ అది కూడా సరిగా లేదు. తూతూ మంత్రంగా ఒక్కరోజే ఇస్తున్నాడు.

### రెగ్యూలర్ షాపుల ఇవ్వాల్సిందే : సివిల్ సప్లైస్ డీటీ , విజయ్‌బాబు

తాత్కాలిక షాపుగా ఏర్పటు చేసినప్పటికీ రెగ్యూలర్ షాపుల 1నుంచి15 రోజుల బియ్యం ఇవ్వాల్సిందే. ఆ షాపును పరిశీలింస్తాను ఏమైన లోటుపాట్లు ఉంటే సరి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తాను.

## సర్పంచ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/వైరా:** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి అన్నవరం గ్రామంలో నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన భూక్యా నాగరాజుని పాఠశాలలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో ఎటువంటి అవసరాలు ఉన్న తనవంతుగా సహాయం అందిస్తానని ప్రధానోపాధ్యాయులు అచ్యుత్, ఉపాధ్యాయులు బాలయేసు, పంచాయతీ సెక్రటరీ శివ, పుష్పావతి పాల్గొన్నారు.



# కాసులుంటేనే కౌన్సిలర్..!

**-ఓటుకు ధర .. పదవికి వేలం**
**-ప్రజాస్వామ్యానికి అంత్యక్రియలు**
**-ఒక్కో అభ్యర్థి తక్కువలో తక్కువ రూ. 15 నుండి 20 లక్షలు కావాల్సిందే**
**-ఓటర్లకు బంపర్ ఆఫర్ గా సంక్రాంతి వచ్చింది**
**-ఆశావహులు ప్రసన్నం చేసుకోండి మరీ..**




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** స్థానిక ఎన్నికలంటే ప్రజలకు పండుగ కావాలి. కానీ నేడు అవి డబ్బు దందాగా మారిపోయాయి. ఓటు అనేది హక్కు కాకుండా సరుకుగా, ప్రజాస్వామ్యం నేడు బజారుగా మారిన దృశ్యం ప్రతి వార్డులోనూ కనిపిస్తోంది. కాసులుంటేనే కౌన్సిలర్ అన్న మాట ఇప్పుడు వ్యంగ్యం కాదు, చేదు వాస్తవంలా కనిపిస్తుంది. ఒక్కో ఓటుకు రూ.1000 ఇవ్వడం ఇక అపవాదం కాకుండా, ఓటరుకు కనీస అర్హతగా మారింది. డబ్బు ఇవ్వని అభ్యర్థికి ఓటు అడిగే హక్కు కూడా లేదన్న స్థాయికి పరిస్థితి దిగజారింది. ఓటు పవిత్రత గురించి మాట్లాడే నాయకులే, అదే ఓటును నోట్లతో కొనుగోలు చేస్తున్నప్పుడు, ప్రజాస్వామ్యం తలదించుకోవాల్సిందే. నామినేషన్ వేసిన నాటినుంచి ఎన్నికల ఫలితాలు వచ్చే వరకూ అభ్యర్థి మీద పడే ఖర్చు లెక్కలకందదు. ప్రచారం పేరుతో లక్షలు, "సర్దుబాటు"ల పేరుతో లక్షలు, చివరి రోజు "చూసుకోవడం" పేరుతో మరో కొన్ని లక్షలు. మొత్తం కలిపితే కనీసం రూ.15 నుంచి రూ.20 లక్షలు ఖర్చు చేయాల్సిందే. ఈ వ్యవస్థలో నిజాయితీగా పని చేయాలనుకునే పేదవాడు లేదా మధ్య తరగతి వ్యక్తికి పోటీ చేసే అవకాశం ఉందా ఉంటే అది కేవలం కలలోనే. ఇక ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు సంక్రాంతిని వ్యాపార పండుగగా మార్చేశాయి. చీరలు, మద్యం, నగదు, బహుమతులు. ఓటు కోసం ఏదైనా సరే. పండుగ పేరుతో జరుగుతున్న ఈ బహిరంగ లంచగొండితనంపై ఎవరూ మాట్లాడటం లేదు. ఎన్నికల నియమాలు కాగితాలకే పరిమితం కాగా, నోట్ల కట్టలే అసలైన ప్రచార సాధనాలయ్యాయి.ఇక్కడ గెలిచేది ఎవరు ప్రజలు కాదు. గెలిచేది పెట్టుబడే. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి గెలిచిన కౌన్సిలర్, ఆ డబ్బు తిరిగి రాబట్టాలనే లక్ష్యంతోనే పదవిలో అడుగుపెడతాడు. ఫలితంగా అభివృద్ధి కాదు అవినీతి రాజ్యమేలుతుంది. ప్రజాసేవ కాదకుండా దోపిడీనే పాలనగా మారుతోంది. వార్డు అభివృద్ధి కంటే, వ్యక్తిగత సంపద పెంపకమే అజెండా అవుతోంది. ఆశావాహులు ప్రసన్నం చేసుకోండి అనే మాట ఇప్పుడు ప్రజలపై వేసిన వ్యంగ్య శాపంగా మారింది. ఓటు అమ్మే ఓటరు, డబ్బుతో గెలిచే అభ్యర్థి ఈ ఇద్దరి మధ్యలో నలిగిపోతున్నది ప్రజాస్వామ్యమే. ఇప్పటికైనా ఓటరు మేల్కొనకపోతే, రేపు కౌన్సిలర్ కాదు ప్రజలే అమ్మకానికి పెట్టబడతారు.ఇ ది ఎన్నిక కాదు వేలం, ఇది ప్రజాస్వామ్యం కాదు వ్యాపారం, మార్పు రావాలంటే నోట్లకు కాదు, నైతికతకు ఓటు పడాలి. లేకపోతే కాసులున్నవాడే నాయకుడు అన్న నియమం శాశ్వత సత్యంగా మిగిలిపోతుంది.ఓ ఓటరా జర ఆలోచించు.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంకండి



**ప్రజాపక్షం/ఇల్లందు:** త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. ఇల్లందు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక వ్యవసాయ కూలీలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని అందులో భాగంగానే స్వాతంత్రానికి ముందు తర్వాత కార్మికులు సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చారని, రైతు వ్యతిరేక విత్తన చట్టం తెచ్చారని, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వీబీజీ రాంజీనీ అమలులోకి తెచ్చారని, ఇదంతా కార్పోరేట్ శక్తులకు ఊగిడం చేసే చర్య అని అన్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు ఏజే రమేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా నికరంగా సిపిఎం పార్టీ రాజీలేని పోరాటం కూడా చేస్తుందని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సంధ్య అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబీ, సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు, ఖాదర్, సర్వన్ కుమార్, మాదారపు వెంకటేశ్వర్లు, మరియా, అబ్బాస్, నాగరాజు, సత్యనారాయణ కోరి, సుజాత, సంతోష్, వెంకన్న, గెలిచిన ఇందిరానగర్, సుభాష్‌నగర్ గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు సోమ సుజాత, కొమరం సరోజ, విజయ కుమార్, ఆర్‌బిజే రాజు, తదితరులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం..!



**రోడ్డు ప్రమాదంలో సుమారు 30 మంది వ్యవసాయ మహిళా కూలీలకు గాయాలు**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండల పరిధిలోని బేతాళపాడు గ్రామ సమీపంలో గురువారం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో తృటిలో మహిళలకు ప్రాణాపాయం తప్పింది. వివరాల్లో కెళితే... బేతాళపాడు గ్రామానికి చెందిన రెడ్డెబోయిన కొండయ్య అనే రైతు పొలంలోని పత్తి తీతలకు సుమారు 30 మంది మహిళలు ట్రాక్టర్ పై వెళ్తుండగా బేతాళపాడు గ్రామ సమీపంలో ట్రాక్టర్ ట్రక్కు ఒక్కసారిగా పక్కకు ఒరేగే సరికి పలువురు మహిళా వ్యవసాయ కూలీలు గాయపడ్డారు. బాధితులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు... బేతాళపాడు గ్రామానికి చెందిన కొండయ్య పొలంలో పత్తి పంట తీయడం కోసం చీపురుగూడెం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు కోరం లక్ష్మి, వజ్జ విజయలక్ష్మి, వజ్జ రమాదేవి, బొర్రా మంగమ్మ, బచ్చల అనసూర్య, మూతి రజిని, కిసార ఉదయశ్రీ, వజ్జ శ్యామల తో పాటు మరో కొంతమంది ట్రాక్టర్‌లో బయల్దేరారు. ఈ నేపథ్యంలో పొలాలకు వెళ్లే మార్గంలో గురువారం ఉదయం ట్రాక్టర్‌లో వెళ్లగా బేతాళపాడు గ్రామ సమీపంలో ట్రాక్టర్ ఒక్కసారిగా పక్కకు ఒరగడంతో మహిళా కూలీలు ఒకరి మీద ఒకరు పడంతో 8మంది మహిళా కూలీలకు తీవ్ర గాయాలు కాగా 108 వాహనం ద్వారా స్థానికులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరికొందరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. డ్రైవర్ అప్రమత్తంగా ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం



**ప్రజాపక్షం/కారేపల్లి:** ప్రజా సంక్షేమమే లక్ష్యమని మాదారం సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాల ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులుతో కలిసి పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, మెరుగైన విద్య అందించేలా కృషి చేయాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్మీర నరేష్ కుమార్, ఉపసర్పంచ్ మంగలాలు, వార్డు మెంబర్ మునీందర్, పాఠశాల సిబ్బంది నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే(ఐజేయూ)మండల మహాసభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి మండల కేంద్రంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో (గంగమ్మ తల్లి గుడి పక్కన) శుక్రవారం జరిగే టియుడబ్ల్యూజే(ఐజేయూ)మండల మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏపూరి లక్ష్మీ నారాయణ, కొత్తూరి శ్రీనివాస్‌లు కోరారు. కారేపల్లి మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టియుడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ, యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, టియుడబ్ల్యూజే(ఐజేయూ)జిల్లా ఉపాధ్యక్షులు తాతా శ్రీనివాసరావులు పాల్గొంటారని తెలిపారు. యూనియన్ సభ్యులందరూ హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## నలుగురు వ్యక్తులపై కేసు నమోదు



**ప్రజాపక్షం/ములకలపల్లి:** కొండ గొర్రెను చంపిన నాలుగురి వ్యక్తులపై కేసు నమోదైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఈవిషయంపై ములరలపల్లి అటవీ రేంజ్ అధికారి రవికిరణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం రాత్రి 9:30 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం ప్రకారం అటవీ జంతువులను వేటాడి విక్రయించేందుకు సిద్ధం చేస్తున్నారనే సమాచారం అధికారులకు తెలిసిందని, సమాచారం మేరకు విజయపురి కాలనీ ములకలపల్లి నందు దాడులు నిర్వహించగా అదే గ్రామానికి చెందిన గంప సాంబయ్య, కన్నబోయిన శివ, సంగం వెంకన్నలు సంగం ఆదినారాయణ ఇంటి వద్ద కొండ గొర్రె అటవీ జంతువును ముక్కలు చేసి విక్రయించేందుకు సిద్ధం చేస్తుండగా వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. అనంతరం వారిని విచారించగా ములకలపల్లి శివారు అటవీ ప్రాంతంలో వేట కుక్కల సహాయంతో వేటాడి కొండ గొర్రెను చంపినట్లు తెలిపారు. దీనిపై అటవీ జంతువుల సంరక్షణ చట్టం 1972 ప్రకారం కేసు నమోదు చేసి 4 వ్యక్తులను రిమాండ్‌కి తరలించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సత్యంపేట గ్రామంలో ప్రజా బాట



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి సెక్షన్‌లోని సత్యంపేట గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించగా భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ ఎస్ఈ జీ మహేంద్రర్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఏఈ ఆపరేషన్స్, హెచ్‌టి/ఎల్‌టి లైన్లకు పూర్తి మెయింటెనెన్స్ చేశారు. ఒక సింగిల్ ఫేజ్ 15కేవీఏ డిటిఆర్( డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్)ను ప్రమాదాలు రాకుండా చూసుకుని సురక్షిత ఎత్తుకు ఎత్తారు. అదే డిటిఆర్‌కు హెచ్‌జి మరియు ఎల్‌టి ఫ్యూజ్ సెట్లు, ఎర్తింగ్ పూర్తిగా కొత్తగా మార్చి సరి చేశారు. ఎస్ఈ మొత్తం గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి పిఎం జూగా పథకం ద్వారా కొత్త విద్యుత్ కనెక్షన్లు ఎలా పొందాలో వివరించారు. ఈకార్యక్రమంలో పాల్వంచ ఏడిఈ రహీమ్ హుస్సేన్, ములకలపల్లి ఏఈ నరేష్, సిబ్బంది, మందారం సర్పంచ్ గంపా సుజాత, సత్యంపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/ఇల్లందు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని ఒడ్డుగూడెం సమీపంలో బైక్‌పై నుండి ప్రమాదవశాత్తు గుంతలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం బూడిదగడ్డ గ్రామానికి చెందిన గొగ్గల రాజు(29)టేకులపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన రేష్మాతో నాలుగేళ్ల క్రితం వివాహమైందని, గ్రామంలో బుధవారం బర్లగూడెంలోని అత్తగారి ఇంటి నుండి కొత్తగూడెం తన ఇంటికి వెళ్తుండగా ఒడ్డగూడెం సమీపంలో బైక్‌పై నుండి గోతిలో పడి మృతి చెందాడు. మృతుడికి మూడేళ్ల పాప ఉంది. బోడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. రాజు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# క్రీడా నైపుణ్యాల వెలికితీతే లక్ష్యం : కూనంనేని

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** తెలంగాణలో ఉన్న క్రీడాకారుల క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా సిఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. సిఎం కప్ టోర్నీలో భాగంగా యువజన క్రీడల ఆధ్వర్యంలో గురువారం సిఎం కప్ టార్చ్ ర్యాలీ పోస్టాఫీస్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన కూనంనేని క్రీడా జ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అన్ని స్థాయిల్లో కలిపి మొత్తం 44 విభాగాల్లో క్రీడలు ఉంటాయని, తెలంగాణలోని క్రీడా కారులు ఒలంపిక్ స్థాయిలో పథకాలు సాధించాలనే ఉద్దేశ్యంతో సిఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ప్రాంతంలో జరిగే క్రీడలను ఆయా ప్రాంతాల అధికారులు విజయవంతం చేసేందుకు అంతా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా




క్రీడల అధికారి ఎం పరందామ రెడ్డి, యుగేందర్‌రెడిడ మహేందర్, వెంకటేశ్వరరావు, ఖాసీం హుస్సేన్, స్వాతిముత్యం, బాబ్జి, జాన్సన్, శ్రీదర్, మొగిలి, రఘు, కోచ్‌లు డానియేల్, కళ్యాణ్, మల్లిఖార్జున్, నాగేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా రహిత సమాజమే లక్ష్యం

**-సంకల్ప సంస్థ అధ్యక్షులు డాక్టర్ రాజేష్ గార్గె**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్:** తలసేమియా వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు రాజేష్ గార్గె తెలిపారు. గురువారం ఖమ్మంలో సంస్థ కార్యాలయంలో తలసేమియా చిన్నారులకు ఉచిత రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ గార్గె మాట్లాడుతూ తలసేమియాతో కొత్తగా పిల్లలు జన్మించకుండా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. తలసేమియా అనే పదాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవడంతో పాటు వ్యాధిగ్రస్థ పిల్లలు ఎలా జన్మిస్తారనే విషయంపై అవగాహన కల్పించాలన్నారు. తలసేమియా చిన్నారులను తల్లిదండ్రులు, సమాజం భారంగా చూడవద్దని వారికి సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లేనని తెలిపారు. రక్త దాతలు తలసేమియా చిన్నారుల కోసం ముందుకు వచ్చి రక్తం దానం చేయడం అభినందనీయమన్నారు. చిన్నారులకు ఏదో రకంగా సేవ చేస్తున్న ప్రతి ఒక్కరికి సంకల్ప సంస్థ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 12న తలసేమియా జాతీయ సొసైటీ బాధ్యులు డాక్టర్ ఆరోరా బృందం ఖమ్మం వస్తున్నారని సంకల్ప సంస్థతో కలిసి వ్యాధిపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. రక్త



పరీక్షలు చేయించుకున్న చిన్నారులకు వారు వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. అనంతరం తలసేమియా చిన్నారుల కోసం సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న దాతలను సత్కరించి మెమోంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి ఎన్. నర్సయ్య, వైద్యులు నారాయణమూర్తి, లక్ష్మి దీప, సంస్థ ఫౌండర్ పి. అనిత, ఉపాధ్యక్షురాలు పావని, కోశాధికారి పి. రవిచందర్, ఉదయ్‌భాస్కర్, ఉపేందర్, అనురాధ, షివెన్, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం, అన్నప్రాసన

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల పరిధిలోని రఘునాథపాలెం, కొర్లబోడు తండా గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. గురువారం రఘునాథపాలెం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గాజుల కృష్ణారావు, సిడిపివో వీరభద్రమ్మ, హైస్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అనురాధ తదితరులు పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. యూనిఫాం పంపిణీ చేశారు. ఆరునెలల చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు




ఎస్‌కె నజ్మా, పార్వతి, లక్ష్మి, ఉపవాణి, కవిత, ఉషారాణి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొర్లబోడుతండా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన అక్షరాభ్యాస కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా చిన్నయ్య నాయక్ పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తుందన్నారు. గర్భిణీలు, బాలింతలకు అవసరమైన మేర పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బీమ్లానాయక్, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, ఆయా, చిన్నారులు , తల్లిదండ్రులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల కేంద్రం ఎర్రుపాలెంలోని రైతు వేదిక నందు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మీ చెక్కులను తహశీల్దార్ మన్నె ఉషాశారద సమక్షంలో నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మధిర మార్కెట్ కమిటీ ఛైర్మన్ బండారు నర్సింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొని పలువురు సర్పంచ్‌లతో కలిసి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి ,షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్‌లు, మార్కెట్, ఆత్మ కమిటీల డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కోసమే భట్టి కొత్త నాటకం : లింగాల

**ప్రజాపక్షం/ మధిర :** గత పదేళ్లలో మధిర పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేనని, మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉందని మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. గురువారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భట్టివిక్రమార్క డిప్యూటీ సిఎంగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు అయినప్పటికీ మధిర పట్టణంలో విధ్వంసం తప్పా అభివృద్ధి ఎక్కడా చేయలేదని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో నేడు మధిర అభివృద్ధి గుర్తుకు వచ్చి కొత్త డ్రామాకు భట్టివిక్రమార్క తెరలేపాడని దుయ్యబట్టారు. నాడు కేసిఆర్ ప్రభుత్వ హయాంలో ట్యాంక్ బండ్ నిర్మించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే దాన్ని ధ్వంసం చేసిన చరిత్ర నేటి పాలకులదని విమర్శించారు. నాడు వందల కోట్లు పెట్టి మధిర పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్‌దేనని, నేడు శంకుస్థాపనల పేరుతో కాలం వెల్లబుచ్చారు తప్ప ధ్వంసం చేసిన మీవైపు ప్రజలు ఉండరని కమల్‌రాజు అన్నారు. ఈసమావేశంలో మధిర ఎఎంసి మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, వంకాయలపాటి నాగేశ్వరరరావు, వైవి.అప్పారావు, భువనగిరిర నారాయణ, ఐలూరి ఉమామహేశ్వర్‌రెడ్డి, ధీరావత్ మాది, వేల్పుల శివ, అబ్దుల్ ఖురేష్,, చీదిరాల రాంబాబు, స్వామి, ఆరుద్ర కొండ తదితరులు పాల్గొన్నారు.




# సిపిఐ వార్డు మెంబర్లు ప్రమాణస్వీకారం

**ప్రజాపక్షం/ మధిర :** మండల పరిధిలోని మల్లారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో 1, 2, 6, 7 వార్డులు సిపిఐ విజయం సాధించిన సందర్భంగా గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సిపిఐ వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ముందుగా మల్లారం సిపిఐ మాజీ గ్రామ సర్పంచ్ అమరజీవి మచ్చ హన్మంతరావు స్థూపానికి, మాజీ ఎంపిటిసి అమరజీవి మందడపు నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో 1వ వార్డు మెంబర్ అరిగల స్వప్న, 2వ వార్డు మెంబర్ మందడపు వెంకటేశ్వరరావు, 6వ వార్డు మెంబర్ యండ్రాతి కుటుంబరావు, 7వ వార్డు మెంబర్ యర్రా నాగుల చిన్ననాగమణిలచేత పంచాయతీ కార్యదర్శి ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మందడపు రాణి, మల్లారం మాజీ సొసైటీ డైరెక్టర్ కొంగర రమేష్, మాజీ వార్డు మెంబర్ మచ్చ పద్మ, ఎఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, సిపిఐ మండల నాయకులు మచ్చ వెంకటేశ్వరరావు, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి పరుచూరి రాము, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కంగర వెంకటేశ్వరరావు, గ్రామశాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ తిరగబడి యువకుడు మృతి

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** ట్రాక్టర్ తిరబడి యువకుడు మృతి చెందిన సంఘటన ములకలపల్లి మండలం తాళ్లపాయి సమీపంలో గురువారం ఉదయం జరిగింది. అశ్వారావుపేట మండలం నారవారిగూడెం గ్రామానికి చెందిన సిద్దల వంశీ(26) అనే యువకుడు కూలీ పనుల నిమిత్తం వెళ్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పి తిరగబడటంతో పక్కనే ఉన్న వంశీపై పడటంతో తీవ్ర గాయాలు కాగా 108ద్వారా కొత్తగూడెం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు ఎస్సై మధుప్రసాద్ తెలిపారు. మృతునికి భార్య మూడు నెలల గర్భిణీగా ఉండి ఒక బాబు ఉన్నాడు. వంశీ అకాల మృతితో వారి కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# పేటకు ఇద్దరు మంత్రులు రాక

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న రైతు మేళా కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి హాజరుకానున్నారు. హెలిక్యాప్టర్ ద్వారా వచ్చి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనున్నారు. పామాయిల్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన హెలీఫ్యాడ్ ను డిఎస్పీ సతీష్‌కుమార్, సిఐ నాగరాజు ఎస్సైతో కలిసి పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ నాయకలు బండి భాస్కర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుంది

# చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో అంగన్వాడి పరిధిలో ఉన్న చిన్నారులకు ఏకరూప దుస్తులు గురువారం సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ నల్లజాల కిషోర్ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేసి అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్‌లు మాట్లాడుతూ అంగనవాడి కేంద్రాల ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను తల్లులు ఉపయోగించుకోవాలని, ప్రతిరోజు పౌష్టికాహారంను తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లులదని, పెంచాల్సిన బాధ్యత వారిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పర్యవేక్షకులు వెంకటమ్మ , టీచర్లు ప్రభావతి ,మణెమ్మ, విజయలక్ష్మి, తల్లులు అంగన్వాడీ చిన్నారులు పాల్గొన్నారు. ప్రతిరోజు సమయపాలన పాటించి తల్లిదండ్రుల మన్ననలు పొంది ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అందేలా చూడాలని ప్రజా ప్రతినిధులు అంగన్వాడి ఉపాధ్యాయులను కోరారు. తల్లులు ప్రతిరోజు ఉదయం అంగన్వాడీ కేంద్రానికి పిల్లలను పంపించాలని కోరారు.



# చౌక ధరల దుకాణంకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/కల్లూరు:** చౌక ధరల దుకాణములు నిర్వహణకు కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కల్లూరు సబ్ కలెక్టర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని సత్తుపల్లి లోని రాజీవ్ నగర్, ఏన్కూర్ లోని ఏన్కూర్, పెనుబల్లి మండలంలోని రామచంద్రరావు బంజర, వేంసూరు మండల పరిధిలోని రామన్నపాలెం, భరణిపాడు, కందుకూరులలో ఆ గ్రామాలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ చౌక ధరల దుకాణం నిర్వహణ కొరకు అర్హత గల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత అయి ఉండి 18 సంవత్సరాలు నుంచి 40 సంవత్సరాలు లోపు వారు అర్హులని వారి పేర్కొన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని వివరించారు.

# పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన కమిషనర్

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని గురువారం పోలింగ్ కేంద్రాలను కమిషనర్ రామచంద్రరావు పరిశీలించారు. కేంద్రాలలో మౌలిక వసతులు పరిశీలన, నీటి వసతి, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, విశాలమైన గదులు తదితర సౌకర్యాలపై ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కమిషనర్ పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు



# పత్రికలు సమాజ హితానికి పాటుపడాలి



**- ఎస్‌పి రోహిత్ రాజ్**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పత్రికలు సమాజ హితానికి పాటు పడే ఆయుధాలుగా ఉండాలని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. ప్రజా పక్షం దినపత్రిక 2026 పెద్ద (కోర్టు) క్యాలెండర్, డైరీని ఆయన గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ప్రచార మాధ్యమాలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని, ఒంటెద్దు పోకడలకు పోకుండా నిజాలను నిగ్గు తేల్చే నిజమైన అక్షర రూపం కావాలని అన్నారు. సోషల్ మీడియా రంగం రాజ్యమేలుతున్న రోజుల్లోనూ అచ్చు పత్రికలకు ఆదరణ ఏ మాత్రం తగ్గలేదని, సమ సమాజ స్థాపనకు తొలినాళ్ల నుండి పత్రికలు అగ్రభాగాన నిలిచాయని చెప్పారు. మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు,స్త్రీ విద్య సామాజిక దురాచారాలను ఎత్తి చూపి తొలిరోజుల్లో ప్రజల్లో చైతన్యం నింపాయని అన్నారు. ప్రస్తుతం యువత సమాజానికి ఎంతో అవసరమని, అలాంటి యువకులు గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, పెను ప్రమాదంగా మారిన ఈ అంశంపై పత్రికలు విధిగా వార్తా కథనాలు రాయాలని, డ్రగ్స్ మహమ్మారిని పార ద్రోలేందుకు పోలీసులు చేస్తున్న కృషిలో భాగస్వాములై అక్షర చైతన్యానికి మరో అడుగు ముందుకేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పిఎస్ ఆనంద్, పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ వంగూరి నాగేశ్వరరావు, చంద్రుగొండ, బూర్గంపాడు విలేకరులు వెలగల మదన్ మోహన్, బర్ల జోషి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళల రక్షణకు జెండర్ రిసోర్స్ సెంటర్లు కీలకం




**- డిఆర్‌డిఓ విద్యా చందన**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, గృహహింసకు, లింగ వివక్ష, లైంగిక వేదింపులు, సామాజిక,ఆర్థిక సమస్యలకు గురైనప్పుడు ఎవిరిని ఆశ్రయించాలో తెలియక మౌనంగా భరించే పరిస్థితులను మార్చేందుకు జెండర్ రిసోర్స్ సెంటర్లు (జిఆర్‌సి) కీలకంగా ఉపయోగపడతాయని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డిఆర్‌డిఓ) విద్యాచందన తెలిపారు. జిఆర్‌సిల అమలుపై అవగాహన కల్పించేందుకు గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు, ఏపిఎంలు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణను సెర్ప్ జెండర్ అడ్వైజరీ, ట్రైనల్ జమున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొలి దశలో భద్రాచలం, మణుగూరు, సుజాతనగర్, లక్ష్మీ దేవిపల్లి మండలాలకు సెంటర్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ సెంటర్ల ద్వారా మహిళలకు న్యాయపరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. అనంతరం విద్యాచందన మాట్లాడుతూ సామాజిక కార్యాచరణ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కమిటీలకు సెంటర్ల నిర్వహణపై శిక్షణ అందిస్తామన్నారు. ప్రతీ గురువారం ఉ.10 గం. నుండి సా.5 గం. వరకు జిఆర్‌సి కేంద్రాల్లో కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటారన్నారు. అదే విధంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కమిటీలు చురుకైన పాత్ర పోషిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డిపిఓ బి అనూష, సెర్ప్ జెండర్ డిపిఎం లింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార లైసెన్సులు తప్పని సరిగా తీసుకోవాలి : ఐటిడిఏ పిఓ



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం పరిసర ప్రాంతాలలో అన్ని రకాల వ్యాపారాలు నిర్వహించే వారు తప్పని సరిగా లైసెన్సులు పొందాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. గురువారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవన్‌లో రిజిస్ట్రేషన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో అన్ని రకాల ఆహార వస్తువులు అమ్మకాలు చేస్తున్న వారు తప్పని సరిగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అథారిటీ లైసెన్సు ఉన్న నిర్వయంగా వ్యాపారాలు చేసుకోవచ్చని, వ్యక్తిగత రుణాలు పొందేందుకు కూడా అవకాశం ఉంటుందని చెప్పారు. లైసెన్స్ ప్రక్రియ కొనసాగుతున్నందున అది పూర్తి కాగానే ఫోన్‌కు మెసేజ్ లు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్, పలు రకాల వ్యాపార సంస్థల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యశాఖ సహకార సంఘం అభివృద్ధి చెందాలి



**ప్రజాపక్షం/కామేపల్లి:** రాజకీయాలు కులాలు వర్గాలతీతంగా గిరిజనులు గిరిజనేతరులు ఒక కుటుంబ లాగా కలిసిన మెలిసి ఆర్థికంగా బలోపేతం కావాలని మాజీ జెడ్‌పిటిసి, మాజీ డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని కొండాయిగూడెం మత్స్యశాఖ సహకార సంఘంలో నూతనంగా గిరిజనులు సభ్యత్వం తీసుకున్నారు. ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. తదనంతరం మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన పంపిణీ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావుతో పాటు పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ఏరియా ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం మత్స్యశాఖ సంఘంలో 207 మంది గిరిజనులను సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందని, వారంతా ఐటిడిఏ, మత్స్యశాఖ ద్వారా చేపలు పట్టడం వల విసరడం మార్కెటింగ్ చేయడం లాంటి వాటిని నేర్చుకోవడం జరిగిందని, అదే విధంగా ప్రతి సంవత్సరం చెరువులలో చేప పిల్లల పోసి పెంచుకోవాలని, దీని కోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా రాయితీలు, భీమా సౌకర్యం కల్పించిందని తెలిపారు. కులాలు తెగలు బేధాభిప్రాయాలు లేకుండా సంఘం సభ్యులంతా ఒక కుటుంబం లాగా ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కొమ్మినేని శ్రీను, సంఘం ప్రధాన కార్యదర్శి బండి నాగేశ్వరరావు, డైరెక్టర్లు అయితనబోయిన వీరభద్రం, తురక బిక్షం, చల్ల పెద్ద నాగయ్య, చల్ల నరసింహారావు, బండి బేగయ్య, చల్ల మల్లయ్య, బానోతు లక్ష్మ, ధరావత్ లాలు, అయితనబోయిన విటల్‌రావు, శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అయితనబోయిన నాగేశ్వరరావు, ధర్మసోత్ కిషన్, ధర్మసోత్ నాగేశ్వరరావు, బానోత్ వీరన్న, బానోత్ కిషన్, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను కాంగ్రెస్ జిల్లా యూత్ నాయకులు తుమ్మల యుగంధర్ పంపిణీ చేశారు. గురువారం మండల పరిధిలోని కోయచలక, చిమ్మపూడి, రాంక్యాతండా, ఈర్లపూడి గ్రామాల్లో తుమ్మల యుగంధర్ పర్యటించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ వివిధ అనారోగ్య కారణాలతో చికిత్సలు పొంది ఆర్థిక భరోసా కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులకు లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మన్ దిరిశాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల కన్వీనర్ దీప్లానాయక్, సర్పంచ్‌లు బలుసుపాటి శేషయ్య, కోటేరు నర్సిరెడ్డి, గీత, ఉప సర్పంచ్ మాధంశెట్టి హరిప్రసాద్, నాయకులు చెరుకూరి పూర్ణచందర్‌రావు, సిపిఐ నాయకులు ప్రొద్దుటూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై వినతి



**ప్రజాపక్షం/అశ్వాపురం:** చింతిర్యాల కాలనీ గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలపై అశ్వాపురం విద్యుత్ శాఖ ఏఈని కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం సర్పంచ్ కొర్సా లలితేలు, ఉపసర్పంచ్ వెన్న అశోక్‌లు అందించారు. గ్రామంలో మెయిన్ రోడ్డుకు వేసిన త్రీ ఫేస్ కరెంటు లైన్ కింద ఎల్‌టి లైను వేస్తే వీధి దీపాలు వేయడానికి అనుకూలంగా ఉంటుందని, కొన్ని కుటుంబాలు విద్యుత్ స్తంభాలు దూరంగా ఉండి విద్యుత్ మీటర్ కట్టుకోలేకపోతున్నామని బాధపడుతున్నారని, కొన్ని లైన్లు లూజు ఉన్నాయని స్మశాన వాటిక దగ్గర విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరిగిందని, దానిని పునరుద్ధరించాలని ఈ సమస్యలన్నిటి మీద వినతి పత్రం అందించారు.

# సమస్యలపై ప్రజా బాట




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఇరవెండి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా రైతుల సమస్యలు నేరుగా, వారికి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలు వ్యవసాయపరంగా ఉన్న సమస్యల మీద సమీక్ష చేసి విద్యుత్ శాఖ నుండి త్వరితగతిన చేయగలిగిన పనులు చేస్తూ, మిగతావి ప్రతిపాదనలు చేసి వాటిని కూడా పరిష్కరించి స్వచ్ఛమైన విద్యుత్ అందించడానికి ప్రతి వారంలో మూడు రోజులు(మంగళవారం, గురువారం, శనివారం) గ్రామాల వారీగా విడతల వారీగా ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏడి నరసింహారావు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈ ఉపేందర్, సర్పంచ్ గుండి బాబూరావు, ఉపసర్పంచ్ మహంకాళి రామారావు, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, వ్యవసాయ రైతులు, గృహ వినియోగదారులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు యూనిఫాం పంపిణీ



**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలో లాల్‌సింగ్ తండా అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన సర్పంచ్ భుక్యా సావిత్రి కోటేశ్వరరావు పాల్గొని యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్కార్ పాఠశాలతో సమానంగా అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం శుభపరిణామం చిన్నపిల్లలకు తల్లి తర్వాత అంగన్వాడీ టీచర్లే తల్లి వంటి వారిని ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఇలా దుస్తువులు పంపిణీ కార్యక్రమం చేయడం వల్ల చిన్నారులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు హాజరు శాతం పెరుగుతుందని ఈసందర్భంగా అంగన్వాడీ స్కూలుకు పప్పు కుక్కర్, పది కుర్చీలు రూ 3500 నగదును అంగన్వాడీ కేంద్రానికి అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోతు వసంత, పాలేరు సెక్టార్ సూపర్వైజర్ పుష్పావతి, అంగన్వాడీ టీచర్ పద్మ, అంగన్వాడీ ఆయా నాగమ్మ, మాజీ సర్పంచ్ వెంకట్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్, శ్రీదేవి, గ్రామ దీపిక లత, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులు జాగ్రత్తలు పాటించాలి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గరికపాడు గ్రామపంచాయితీ అంగన్‌వాడీ సెంటర్ 2లో ఏర్పాటు చేసిన ఆరోగ్య లక్ష్మి కార్యక్రమానికి సర్పంచ్ లక్కిరెడ్డి నాగలక్ష్మి ప్రభాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి నాగలక్ష్మి ప్రభాకర్‌రెడ్డి, మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు పిల్లలకు ఈ ఆరోగ్య లక్ష్మి పథకం యొక్క ఉద్దేశ్యాలను గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాలింతలకు, పిల్లలకు వేయాల్సిన వ్యాక్సినేషన్ గురించి, బాలామృతం, బాలమృతం ప్లస్ పథకాల గురించి వివరించారు. అనంతరం అంగన్‌వాడీ స్టోర్ రూమ్ సామాగ్రి సరుకుల నాణ్యత, తయారు చేసిన వంటలను పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్స్ ఆయాలకి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, స్థానిక మహిళలు, పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

# సిఎం కప్పుకు విద్యార్థుల ర్యాలీ



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని ముఖ్యమంత్రి టోర్నమెంట్‌కు గురువారం విద్యార్థులచే స్ట్రాచ్ ర్యాలీ ఎర్రుపాలెం రింగ్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా యూత్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి బి.సునీల్ రెడ్డి, క్రీడల కన్వీనర్ ఎంపిడిఓ బి.సురేందర్ స్ట్రాచ్ ర్యాలీ ప్రారంభించారు. మొత్తం 500మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈనెల 17వ తేదీ నుండి 31 గ్రామపంచాయతీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పోటీలు గ్రామస్థాయిలో నిర్వహించినున్నట్లు తెలిపారు. జనవరి 28న మండలస్థాయి పోటీలు జరుగుతాయని, మండలస్థాయి గెలిచిన విజేతలు నియోజకవర్గ స్థాయిలో ఆడి గెలిచిన వారు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. బాలికలు, బాయ్స్ జూనియర్స్, సీనియర్ విభాగాల్లో ఈ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ మురళీమోహన్ రావు, ఎస్సై రమేష్‌కుమార్, జిల్లా అధికారులు గౌస్, ఆదర్శ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ కటికల కృష్ణబాబు, సిహెచ్.సుధాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరిస్తే నష్టపోయేది సామాన్య ప్రజలే..

**-సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం**




ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్: ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరిస్తే నష్టపోయేది సామాన్య, మధ్యతరగతి ప్రజలేనని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రభుత్వ బ్యాంకుల పరిరక్షణలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏపిటిబిఇఎఫ్) తలపెట్టిన జన జాగృతి యాత్ర ఖమ్మం నగరానికి చేరుకుంది ఈ సందర్భంగా బాగం హేమంతరావు, ఏఐయుబిఈఏ ప్రెసిడెంట్ రవీంద్రనాథ్ లు మాట్లాడుతూ జన జాగృతి యాత్ర కెనరా బ్యాంకు ఉద్యోగి ఉమామహేష్ హైదరాబాద్‌లో మొదలుపెట్టారన్నారు. ఈ సైకిల్ యాత్ర ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనాన్ని నిలిపివేయడమేనన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులలో అవసరమైన మేర నియామకాలను వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలన్నారు. ప్రైవేటీకరణతో ఎక్కువగా నష్టపోయేది సామాన్య ప్రజలేనన్నారు. కేంద్ర ప్రభుత్వం బడా బాబులకు రుణమాఫీలను వెంటనే నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, ఏపిటిబిఈఎఫ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సమద్‌ఖాన్, ఖమ్మంజిల్లా బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య కో ఆర్డినేషన్ కమిటీ జిల్లా కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కుమార్, ఏఐటియుసి నాయకులు శివరామకృష్ణ, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో జారే విస్తృత పర్యటన






ప్రజాపక్షం/ అశ్వారావుపేట : అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ పథకం కింద లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు అందచేశారు. అనంతరం బాలరాజుగూడెం పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించారు. అనంతం పట్వారీగూడెం ప్రధాన సెంటర్ నందు రోడ్డు విస్తరణ పనులు పరిశీలించారు. అనంతరం అశ్వారావుపేట మండల కేంద్రంలో సిఎం కప్ టార్చ్ ర్యాలీను ప్రారంభించారు. ఆతర్వాత అశ్వారావుపేటకు చెందిన జూజం బంగారురావు కుటుంబానికి, అలాగే దమ్మపేట మండలం రంగవారిగూడెం గ్రామానికి చెందిన తంగేళ్ళముడి పోలయ్య కుటుంబానికి రూ.5లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందచేశారు. అనంతరం దమ్మపేట మండలం అక్కినేపల్లి పంచాయతీ వెంకటరాజపురం గ్రామంలో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ అధికారులతో కలిసి కరెంట్ సమస్యల పరిష్కారం, మెరుగైన సేవలు, ప్రభుత్వ రాయితీల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజాపక్షం దినపత్రిక క్యాలెండర్‌ను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆవిష్కరించారు. ప్రజాపక్షం పత్రిక నిస్వార్థంగా ప్రజా సమస్యలపై పోరాటం చేసే పత్రిక అని, ఇటువంటి పత్రికలు మంచి భావజాలంతో పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునీకరణ పనులు ఫిబ్రవరి 15 నాటికి పూర్తి చేయాలి

**-మిర్చి మార్కెట్ యార్డు ఆధునీకరణకు రూ. 155.30 కోట్లు మంజూరు**
**-పనులను పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్, కలెక్టర్**





ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్: మిర్చి మార్కెట్ యార్డు మొదటి దశ ఆధునీకరణ పనులు ఫిబ్రవరి 15 నాటికి పూర్తి చేయాలని వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ తెలిపారు. ఖమ్మంలోని మిర్చి మార్కెట్ యార్డులో చేపట్టిన ఆధునీకరణ పనులను గురువారం వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సురేంద్రమోహన్ మాట్లాడుతూ మిర్చి మార్కెట్ యార్డు ఆధునీకరణలో భాగంగా రాబోయే మార్కెట్ సీజన్ లోపు మిర్చి తరలింపుకు అనుకూలంగా ఉండేందుకు అవసరమైన మార్కెట్ షెడ్స్, ఇతర నిర్మాణ పనులు ఫిబ్రవరి 15 నాటికి పూర్తి చేయాలన్నారు. రైతులు మార్కెట్‌లోకి రాగానే మంచి అనుభూతి పొందాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అన్ని వసతులు కల్పించాలన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఆరోజు ధర ఎల్ఈడి స్క్రీన్లలో ప్రదర్శించాలన్నారు. ఏజెంట్, ట్రేడర్, రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రవేశం వద్దనే ఏ లాట్‌కు వెళ్లాలి, ఎంత టైం పడుతుంది, స్లాట్ బుకింగ్, రష్ గురించి రైతుకు పూర్తి సమాచారం ఉండాలన్నారు. మార్కెట్‌లో సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేయాలని, రైతులు రాత్రి బస చేస్తే అందుకు తగినట్లు వసతులు కల్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, క్యాంటిన్, సోలార్ పవర్, వేయింగ్ బ్రిడ్జి ఏర్పాట్లు ఉండాలన్నారు. నీడ నిచ్చే మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మిర్చి యార్డు ఆధునీకరణ కోసం ప్రభుత్వం రూ.155.30 కోట్లు కేటాయించిందని ఆధునీకరణ పనులు రెండు దశల్లో చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటి దశలో రూ.114.96 కోట్లు పనులు జరుగుతున్నాయన్నారు. ఆధునీకరణలో భాగంగా ఏడు షెడ్ల నిర్మాణ పనులు ప్రారంభించి ఐదు షెడ్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మరుగుదొడ్లు, ఓవర్ హెడ్ ట్యాంక్, ఆర్‌వో ప్లాంట్, ప్రహరీగోడ, సంపు, పంపు రూము, అగ్నిప్రమాదాల నియంత్రణకు ఫైర్ ఫైటింగ్ పైప్స్ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు.

## టిజిఎన్‌పిడిసిఎల్ ప్రజాబాట




ప్రజాపక్షం/పాల్వంచ : విద్యుత్ సరఫరాలో ఎటువంటి అవాంతరాలు తలెత్తినా వెంటనే తెలియజేస్తే సమస్యలను పరిష్కరించేందుకుకృషి చేస్తామని ఏఈ రవీందర్ అన్నారు. మండల పరిధి నాగారం గ్రామంలో టిజిఎన్‌పిడిసిఎల్ ఆద్వర్యంలో గురువారం ప్రజాబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి నేరుగా గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే వాటిని పరిష్కరించారు. వోల్టేజి సమస్య, తరచూ అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్ లోపాలు, సర్వీస్‌వైర్ సమస్యలు, మీటర్ రీడింగ్, బిల్లింగ్ తదితర అంశాలపై ఏఈ జి. రవీందర్ ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ సంబంధిత పథకాలు, వినియోగ రాయితీలు, భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాబాటలో భాగంగా ప్రజలతో ప్రత్యక్ష్యంగా చర్చలు జరిపామని, దీనితో ప్రజలకు విద్యుత్ సేవలపై మరింత నమ్మకం కలిగిందన్నారు. రాబోయే రోజుల్లో మెరుగైన నిరంతర విద్యుత్ సరఫరా చేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎం వి. ఆంజనేయులు, ఏఎల్ఎం రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమాఖ్య భవన నిర్మాణాలకు అనుమతి

**-ఒక్కో భవన నిర్మాణానికి 10 లక్షలు మంజూరు**



ప్రజాపక్షం/కల్లూరు: స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలపడేందుకు జీవనోపాదులు కొరకు శిక్షణా తరగతులు అవగాహన కార్యక్రమాలు కొరకు ఐకెపి ఆధ్వర్యంలో నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాలలో గ్రామ సమైక్య భవనాలు లేనందున పాఠశాలలు గ్రామ పంచాయితీ భవనాలలో సమావేశాలు సభలు శిక్షణలు ఏర్పాటు చేసుకున్నారు వేరే అద్దె, ఆరు బయట భవనాలలో కార్యక్రమాలు నిర్వహించడం వలన పలు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు స్వయం సహాయక సంఘ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం గ్రామ సమైక్య భవనాలు నిర్మించేందుకు ముందుకు రావడంతో మహిళా స్వయం సంఘాలు వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 29 గ్రామ సమాఖ్యలు ఉండగా 15000 మంది మహిళ సభ్యులు స్వయం సహాయక సంఘ సభ్యులుగా ఉన్నారు. ప్రస్తుతం గ్రామాలలో నూతన పాలకవర్గం ద్వారా సమాఖ్యల ద్వారా తీర్మానాలు 200 గజాల ప్రభుత్వ స్థలం ఉంటే తీర్మానాల అనుమతితో ప్రభుత్వం పదిలక్షల నిధులతో భవన నిర్మాణం చేపడుతుందని ఐకెపి ఏపిఎం అశోక రాణి తెలిపారు. గ్రామాల్లో కొత్తగా నిర్మించబోయే కార్యాలయాలు గానే కాకుండా బహుళార్థ సాధక కేంద్రాలుగా మహిళలకు ఉపయోగంగా ఉంటుంది. మహిళలకు జీవనోపాదుల కొరకు శిక్షణ కార్యక్రమాలు కొరకు ఈ కార్యాలయాలు ఉపయోగపడతాయని పేర్కొంటున్నారు. అదేవిధంగా నెలవారి సమావేశాలు సభలు, గ్రూపు సమస్యలు, లింకేజీ రుణాలు, స్త్రీ నిధి రుణాలు ,మహిళా భివృద్ధి పథకాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు, ఈ మహిళా సమైక్య భవనం ఉపయోగపడుతుంది. ప్రతిపాదనలు సిద్ధం. గ్రామాల్లో గ్రామ సమైక్య భవనాలు నిర్మాణం కు ప్రతిపాదనలు స్వీకరిస్తున్నట్లు నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ద్వారా తీర్మానాలు ,గ్రామ సమైక్య తీర్మానాలు బట్టి ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఐకెపి ఏపిఎం అశోక రాణి తెలిపారు.

## ఉత్సాహంగా సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీ



ప్రజాపక్షం/చింతకాని: సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీ చింతకాని మండలకేంద్రంలో ఉత్సాహంగా సాగింది.ఎర్రుపాలెం నుంచి ప్రారంభమైన ర్యాలీ, మధిర, బోనకల్ గుండా చింతకాని మండలంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పేరును అధికారిక వెబ్ సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికితీసేందుకు సీఎం కప్ సెకండ్ ఎడిషన్ నిర్వహిస్తుందన్నారు. ఈ ర్యాలీలో జిల్లా క్రీడాధికారి సునీల్ రెడ్డి, తహసీల్దార్ బాబ్జీప్రసాద్, ఎస్సై వీరేందర్, చింతకాని ఎంఈవో రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు పెన్నులు, ప్యాడ్లు వితరణ



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని ముచ్చవరం, విశ్వనాథపురం, పాయపూరు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ముచ్చవరం పాఠశాల ఉపాధ్యాయులు షేక్ చాంద్ సాహెబ్ వారి కుమార్తె జన్మ దినోత్సవ సందర్భంగా రాత పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు, పెన్సిళ్ళను గురువారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల మధ్య కుమార్తె జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే అర్జున్ రావు, పాఠశాల సిబ్బంది నాగలక్ష్మీ, శ్రీలక్ష్మి , వెంకటేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం వారి కుమార్తెకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## బైపాస్ రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలి




ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచ సీతారామపట్నం నుండి బూర్గంపాడు ఉప్పుసాక వరకు నిర్మిస్తున్న బైపాస్ రోడ్‌కు మధ్యన ఉన్న విద్యుత్ స్థంభాలను తొలగించి రహదారి నిర్మాణం చేయాలని ఉప్పుగండ్ల అనిల్ కుమార్ అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో పాత్రియుల సమావేశం గురు వారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ సీతారామపట్నం సబ్ స్టేషన్ నుండి నిర్మిస్తున్న రహదారిలో మాయింటికి అతి సమీపంలో గల 11 కేవి విద్యుత్ స్థంభం, మరియు మునిసిపాలిటి వారు నిర్మించిన డ్రేనేజీ, వాటర్ పైప్‌లైన్‌ల వాల్వులు ఉన్నాయి. వాటిని తొలగించకుండానే కాంట్రాక్టర్ మా ఇంటికి ఆనుకొని మూలమలుపు వద్ద రహదారిని వేస్తు న్నారని ఆరోపించారు. దీనితో ఇరుకుగా ఉండి తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పలుమార్లు కాంట్రాక్టర్‌ను సంప్రదించగా నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నాడని అన్నారు. వెంటనే సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించి 11 కేవి, విద్యుత్ స్థంభాన్ని, మున్సిపాలిటీ వారి కరెంట్ స్థంభాలు, డ్రైనేజీలను వెంటనే తొలగించి రహదారి వెడల్పు చేయాలని గుత్తేదారుడికి ఆదేశాలు జారీచేయాలని కోరారు. ఈ సమావేశంలో అనిల్ కుటుంబ సబ్యులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.